క్లుప్తంగా

ఉద్యోగ మేళా రేపు

సత్యవేడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఉద్యోగమేళా జరుగుతుందని ఎంపీపీ వి.ప్రతిమ తెలిపారు. శ్రీసిటీలోని మొబైల్ కంపెనీలో పనిచేసేందుకు క్యూస్ సంస్థ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంటర్వ్యూ నిర్వహిస్తుందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన 19 నుంచి 30 ఏళ్లలోపు మహిళలు అర్హులని హెచ్‌ఆర్ వినయ్‌కుమార్ తెలిపారు. నెలకు రూ.13,286 వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, రవాణా సౌకర్యం, క్యాంటిన్ వసతి ఉందన్నారు. ఈ అవకాశాన్ని నియోజవర్గంలోని నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు సీతారామ కల్యాణోత్సవం



విద్యుద్దీపాలంకరణలో రామాలయం

బుచ్చినాయుడుకండ్రిగ: పల్లమాల గ్రామంలోని శ్రీకోదండ రామాలయంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సీఎస్ రెడ్డి తెలిపారు. భక్తి గీతాలాపన, అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.

కృష్ణ మందిరంలో మంటలు



నారాయణవనం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వెత్తలతడుకులోని కృష్ణ మందిరంలో మంటలు చెలరేగాయి. దేవతామూర్తుల చిత్ర పటాలు, మైక్ సెట్ పూర్తిగా కాలిపోయాయి. గ్రామస్తుల కథనం మేరకు.. మంగళవారం వేకువజామున ఆలయం నుంచి పొగలు రావడాన్ని కొందరు గుర్తించి గ్రామస్తులకు తెలియజేశారు. మంటలను ఆర్పివేశారు. మంటలకు దేవతామూ ర్తుల చిత్ర పటాలు, మైక్‌సెట్ కాలిపోయాయి. శ్రీరామ నవమి, కృష్ణ జయంతి ఉత్సవాల్లో పటాలను ఊరేగించే చెక్క ప్రభ స్వల్పంగా కాలిందని, సుమారు రూ. 30 వేల నష్టం ఉంటుందని గ్రామస్తులు లోకయ్య, వెంకటేష్ తెలిపారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

ఏర్పేడు: ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని సీతారాంపేట సమీపంలో మంగళవారం జరిగింది. ఏర్పేడు సీఐ శ్రీహరి తెలిపిన వివరాల మేరకు.. తిరుపతికి చెందిన ప్రతాప్(38), వినోద్(40) ద్విచక్ర వాహనంలో శ్రీకాళహస్తికి బయలుదేరారు. సీతారాంపేట సమీపంలో ముందు వెళుతున్న వాహనాన్ని అధిగమించబోయే క్రమంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరు కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు





ధ్వంసమైన బైక్, గాయపడిన సుబ్రమణ్యం

పిచ్చాటూరు: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో వృద్ధుడు గాయపడ్డాడు. నాగలాపురం మండలం బైటకొడియంబేడుకు చెందిన సుబ్రమణ్యం (62) సొంత పని నిమిత్తం మంగళవారం నాగలాపురం వచ్చాడు. సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యాడు. భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఎదురుగా పుత్తూరు వైపు వెళ్తున్న ఇన్నోవా కారు ఢీకొంది. సుబ్రమణ్యంకు గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో నాగలాపురం పీహెచ్‌సీలో ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

ప్రసన్న వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న రవీంద్ర సన్నారెడ్డి

సత్యవేడు: శ్రీసిటీ పరిధిలోని ఆరూరు నర్సరీ వద్దనున్న శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం విష్ణు సహస్ర పారాయణం వైభవంగా నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజలు, ఉద్యోగుల క్షేమంతో పాటు శ్రీసిటీ మరింత పురోగతి సాధించాలనే ఆకాంక్షతో తలపెట్టిన పూజలు నాలుగు రోజుల పాటు జరుగనున్నాయి. మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్‌వరణం, ప్రధాన కలశ స్థాపన, అష్టోత్తరం, విష్ణు సహస్ర పారాయణ పూజలు జరిగాయి. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

కోలాహలంగా ముత్యాలమ్మ జాతర



ప్రత్యేకాలంకరణలో ముత్యాలమ్మ



ఊరేగింపుగా సాగుతున్న గెరిగ ఉత్సవం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం నుంచి జాతర ప్రారంభమైంది. మూడు రోజుల పాటు ఈ జాతర జరుగనుంది. జాతరలో భాగంగా మొదటి రోజు మంగళవారం గెరిగ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ముత్యాలమ్మ ఆలయంలోని వినాయకస్వామి ఆలయం వద్ద విశేష పూజలు నిర్వహించారు. ముత్యాలమ్మ అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించి పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. ఉదయం మైలు, ముగ్గు, రాత్రి శేషపాన్పు ముగ్గు వేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, డప్పుల నడుమ సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి ముత్యాలమ్మకు సమర్పించారు. ఆలయ అర్చకులు పోతురాజు, గెరిగలకు పూజలు నిర్వహించి ఊరేగింపు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఓ సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు మల్లికార్జున్‌ప్రసాద్, లోకేష్‌రెడ్డి, లక్ష్మయ్య, హరికృష్ణ, సుదర్శన్‌రెడ్డి, దుర్గ, పట్టణ ప్రముఖులు స్వర్ణమూర్తి, భాస్కర్ ముదిరాజ్, మొగరాల గణేష్, సెన్నీరుకుప్పం శేఖర్, పసల కుమారస్వామి, రమేష్, మునిరెడ్డి, బాలగౌడ్, తేజ, సునీల్, ప్రసాద్ పాల్గొన్నారు.



మైలు ముగ్గు

శుకబ్రహ్మాశ్రమంలో ఘనంగా 25వ ఆరాధనోత్సవాలు



పురవీధుల్లో విద్యాప్రకాశనందగిరిస్వామి చిత్రపటం ఊరేగింపు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని శుకబ్రహ్మాశ్రమంలో మంగళవారం ఘనంగా 25వ ఆరాధనోత్సవాలు ప్రారంభమయ్యాయి. అందులోభాగంగా ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశనందగిరి స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. అనంతరం వాహనంపై అధిష్టింపజేసి పుర వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో కళాశాలను స్థాపించి ఎంతోమందికి విద్యాప్రకాశనందగిరి స్వామి ఎంతోమందికి విద్యాదాత అయ్యారన్నారు. ఆయనను ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపనందగిరిస్వామి మాట్లాడుతూ సకల లోకానికి గీత మకరందాన్ని అందించి జీవుడికి భగవంతుని చేరుకునే మార్గాన్ని ఉపదేశించి మహనీయుడు విద్యాప్రకాశనందగిరి స్వామి అని అన్నారు. ఆశ్రమ ఉత్తరాధికారి సంపూర్ణనందగిరిస్వామి, ఆర్డీఓ రామారావు, పాలకమండలి సభ్యులు సునీత, రమాప్రభ, సుమతి, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీదేవి, చింతామణి పాండు, ప్రముఖులు అజయ్‌కుమార్, రత్నంరెడ్డి, రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు, డిల్లీబాబు, భాస్కర్ ముదిరాజ్, కొల్లూరు హరినాయుడు, పసల కుమారస్వామి, ఉదయ్‌కుమార్, నరసింహులు, కల్యాణ్, సూరి, ప్రసాద్, తేజ పాల్గొన్నారు.

చండీహోమం మండపం పనుల పరిశీలన

శ్రీకాళహస్తీశ్వరాలయంలో చండీహోమం, రుద్ర హోమం మండప ఆధునికీకరణ పనులను మంగళవారం పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆలయంలోని కాళికాదేవి వద్ద ఉన్న చండీహోమం, రుద్రహోమం మండపాలను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో రూ.16లక్షలతో 50మంది కూర్చునే విధంగా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చండీహోమం, రుద్రహోమం మణికంఠేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఇంజినీరింగ్‌శాఖ అధికారులు ఏఈ కిషోర్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, సిబ్బంది సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కన్నడ హీరో రక్షిత్‌శెట్టి



రక్షిత్‌శెట్టికి జ్ఞాపిక అందజేస్తున్న బియ్యపు ఆకర్ష్‌రెడ్డి

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం కర్ణాటక సినీహీరో రక్షిత్‌శెట్టి దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తనయుడు బియ్యపు ఆకర్ష్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చట్టరీత్యానేరం



మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ శివయ్య

బుచ్చినాయుడుకండ్రిగ: ఎస్సీ, ఎస్టీలపై కుల వివక్ష చూపితే చట్టరీత్యా చర్యలు తప్పవని డిప్యూటీ తహసీల్దార్ శివయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కాటూరు ఎస్టీ కాలనీలో సామాజిక న్యాయంపై రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు వారికి ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వివక్షకు గురైనా తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యుడు రవి పాల్గొన్నారు.

పింఛన్ అందజేత

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మండలంలోని పోయ్యి గ్రామం క్లస్టర్ - 8లో పైపురి సునీల్ పెరాలసిస్‌తో బాధపడుతున్నారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం క్లస్టర్- 8 గ్రామ వలంటీర్ వై.పద్మ శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి వెళ్లి లబ్ధిదారుడికి పింఛన్ అందజేశారు.



పింఛన్ ఇస్తున్న వలంటీర్

ఆర్డీఓ కార్యాలయం ఘనత జగనన్నదే!



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

- ఆర్డీఓ కార్యాలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సమావేశానికి హాజరైన ప్రజలు

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఏడాది కిందట ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శ్రీకాళహస్తికి ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజలు కలలు కన్నారని తెలిపారు. అయితే శ్రీకాళహస్తిలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని అడిగిన వెంటనే మంజూరు చేశారని చెప్పారు. శ్రీకాళహస్తిలో కార్యాలయం ఏర్పాటు చేయడం వలన శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు సౌలభ్యంగా ఉందని వివరించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయ్యిందని అయితే కరోనాతో రెండేళ్లు ఎలాంటి పాలన కొనసాగలేదని అన్నారు. మిగతా రెండేళ్ల కాలంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలోకి తీకొచ్చానని వివరించారు. గత పాలకులు 30 సంవత్సరాలు పాలించారని వారి పాలనలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అను చందంగా ఉండి పోయిందని విమర్శించారు. అభివృద్ధి ఎవరి పాలనలో జరిగిందనే విషయం ప్రజలు గమనించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వేలకోట్లు వెచ్చించి గ్రామాల్లో సీసీరోడ్లు, రింగ్‌రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆర్డీఓ రామారావు, రెవెన్యూ సర్వీస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, ఎంపీడీఓ దామోదర్‌నాయుడు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, వయ్యాల కృష్ణారెడ్డి, పసల సుమతి, రమాప్రభ, సునీత, ముద్దమూడి రవి, కొన్నలి రమేష్, కోళ్లూరు హరినాయుడు, శ్రీవారి సురేష్, భాస్కర్, పసల కృష్ణయ్య, మునిరెడ్డి, జయరామయ్య, మునిరాజ, హేమంత్, కార్తీక్, పార్థసారథిగౌడ్, సాగీర్‌బీ, రుష్యేంద్రమ్మ, ధనలక్ష్మి, ఇంద్రజ, సుధీర్, రూపచంద్, అన్వర్, ప్రేమ్‌కుమార్, ప్రమీల, సంతోష్ పాల్గొన్నారు.

చెల్లూరులో మా నమ్మకం నువ్వే జగనన్న

ఏర్పేడు: మండలంలోని చెల్లూరు, కొత్తవీరాపురం గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. సచివాలయ కన్వీనర్‌లకు పార్టీ జెండా, స్టిక్కర్లు, వివిధ పుస్తకాలు అందజేశారు. వాటిని గృహసారథుల ద్వారా ఇంటింటికి అందజేయనున్నారు. జెడ్పీటీసీ తిరుమలయ్య, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, నేతలు రాజేంద్ర, సురేఖ, శ్రీహరి రాయల్, వేణు, మధు, మోహన్ పాల్గొన్నారు.



చెల్లూరులో సామగ్రిని ఆవిష్కరిస్తున్న కిషోర్‌రెడ్డి

ఉపాధి పథకం.. కూలీలకు వరం

- డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్
- పిచ్చాటూరులో సామాజిక తనిఖీ భహిరంగ సభ



మాట్లాడుతున్న డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

పిచ్చాటూరు: ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ పేదలు సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ప్రారంభమైనందున ఉపాధి పనుల్లో అధిక సంఖ్యలో కూలీలు పాల్గొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.257గా ఉన్న రోజువారి వేతనాన్ని సైతం ఈ నెల నుంచి రూ.272కు పెంచిందన్నారు. అలాగే ఈ పథకం ద్వారా మామిడి చెట్ల పెంపకంతో పాటు మల్లె, రోజా వంటి పూల తోటలు, సపోట, నిమ్మ, జామ, కొబ్బరి వంటి తోటలు పెంపకానికి రైతులకు అవకాశం కల్పించిందన్నారు. ప్రస్తుతం 16వ విడత సామాజిక తనిఖీ జరుగుతుందని, ఈ తనిఖీ ద్వారా మండలంలో జరిగిన 818 పనులను ఆడిట్ బృందం తనిఖీ చేసిందన్నారు. ఈ పనులకు రూ.7.17 కోట్లు వెచ్చించిందన్నారు. ఉపాధి సిబ్బంది చేసిన తప్పిదాలకు రూ.10,500 అపరాధ రుసుంతో పాటు రూ.13,833 రికవరీ చేసినట్లు వెల్లడించారు. ఎస్ఎస్ఏలో రూ.2,734 రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, అంబుడ్స్‌మన్ రాసరాయ రాయుడు, ఏపీడీ డి.సరిత, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎస్ఆర్‌పీ రాజు, ఉపాధి ఏపీఓ సుధాకర్, పీఆర్ జేఈ మణిబాబు, ఉపాధి జేఈ భాస్కర్‌రావు, డీఆర్‌పీలు, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తుపై అవగాహన కల్పించండి



ఆదిమూలం, ఎమ్మెల్యే, సత్యవేడు

పిచ్చాటూరు: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంపై గృహసారథులకు, గ్రామ వలంటీర్లకు, సచివాలయ కన్వీనర్‌లకు జేసీఎస్ కన్వీనర్లు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. ఈ నెల 7న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో మంగళవారం పిచ్చాటూరులో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంపై నియోజకవర్గంలోని 96 గ్రామ సచివాలయాల్లో సమావేశం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి పార్టీలోని ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు.

సంక్షేమ పథకాలను వివరించాలి..

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గృహ సారథులు, వలంటీర్లు, ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని జేసీఎస్ మండల కన్వీనర్ జయచంద్రనాయుడు తెలిపారు. ఆయన మంగళవారం పార్లపల్లి, కాటూరు, పల్లమాల గ్రామ సచివాలయాల పరిధిలో గ్రామ వలంటీర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించి, జగనన్నే మా భవిష్యత్తు కు సంబంధించిన కరపత్రాలు, సామాగ్రిని పంపిణీ చేసి, అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు జొన్నలగోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, ఎంపీటీసీ సభ్యుడు రవి, సర్పంచ్ స్వప్న, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గురవయ్య, నేతలు ప్రసాద్‌పాల్, చలపతి, దశకుమార్, బాలశేఖర్, మునిరాజ పాల్గొన్నారు.



నాగలాపురంలో అవగాహన కల్పిస్తున్న నేతలు

సైనికుల్లా పనిచేయాలి..

2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చేందుకు గృహ సారథులు, వల్లంటీర్లు సైనికులా పనిచేయాలని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణివిద్యానాథరెడ్డి పిలుపునిచారు. ఆయన మంగళవారం నీర్పాకోట, గాజులపెళ్లూరు గ్రామాల్లో గృహసార థులు, వల్లంటీర్లతో సమావేశం నిర్వహించారు. సురుటుపల్లి దేవస్థానం బోర్డు సభ్యులు అజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఇమామ్ బాషా, తులసీరామ్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తుపై అవగాహన

పిచ్చాటూరు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో పార్టీ శ్రేణులు వలంటీర్లకు, గృహ సారథులకు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన కల్పించాయి. మంగళవారం నాగలాపురం-1,2,3, బీకే బేడు, క్రిష్ణాపురం, కడివేడు సచివాలయాల్లో పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, సచివాలయ మండల కన్వీనర్ మోహన్ మొదలి, నేతలు శ్యామ్, మహేష్ రెడ్డి, సర్పంచ్‌లు మహేంద్ర, మదన్‌మోహన్, ఎస్ఎం సురేష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు. రామాపురం, పులికుంద్రం సచివాలయ పరిధిలో పార్టీ నాయకులు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేపీ భాస్కర్ నాయుడు, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, విద్యార్థి విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేంద్ర, నేతలు పాలపద్మనాభం, కిరణ్‌కుమార్, చలపతిరాజు, మోహన్, జనార్దన్ పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం చేయాలి

సత్యవేడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే. సుశీలకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం దాసుకుప్పం సచివాలయ పరిధిలో కన్వీనర్లు, గృహసారథులతో ఆయన కలిసి మానమ్మకం నువ్వే జగన్‌కి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పంచాయతీ పరిధిలోని గృహసారథులకు కిట్లు అందజేశారు. సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే. చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బొప్పన సోమశేఖర్, ఎంపీటీసీ బాలయ్య రెడ్డి పాల్గొన్నారు.

గృహసారథులు సైనికుల్లా పనిచేయాలి

వరదయ్యపాళెం: వైఎస్సార్‌సీపీ రెండవసారి అధికారంలోకి వచ్చి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి చేసేందుకు గృహ సారథులు సైనికుల్లా పనిచేయాలని మండల జేసీఎస్ కన్వీనర్ చిన్నా పిలుపునిచ్చారు. సీఎల్ఎన్‌పల్లి, బత్తలవల్లం, చిన్న పాండూరు గ్రామ సచివాలయాల పరిధిలోని గృహ సారథులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మాజీ సర్పంచ్ బొప్పన తిలక్‌బాబు, సర్పంచులు దుడ్డు వేణు, శ్యామలమ్మ, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, మండల రైతు సలహా సంఘం అధ్యక్షుడు మురళీ నాయుడు, ఉప సర్పంచ్ మహేంద్ర, సచివాలయ కన్వీనర్లు గిరిరెడ్డి, మాధవయ్య, గిరి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

బాధ్యతగా మా నమ్మకం నువ్వే జగనన్న

నారాయణవనం: గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు బాధ్యతతో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జేసీఎం మండల కన్వీనర్ కోనేటి బాబు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి సూచించారు. మంగళవారం నారాయణవనం 1, 2, భీమునిచెరువు, కసిమ్మిట్ట సచివాలయాలలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. వైఎస్ ఎంపీపీ శివశంకర్ ,సర్పంచ్‌లు మురుగేశం శశికల అయ్యప్ప, సింగిల్‌విండో డైరెక్టర్ మనోహర్, నేతలు ఆర్ముగం ఢిల్లీ, పెరుమాళ్, గోపి, సుధాబాబు పాల్గొన్నారు.



దాసుకుప్పంలో కిట్లు అందజేత



బీఎన్‌కండ్రిగ : నీర్పాకోటలో మాట్లాడుతున్న మండల పార్టీ కన్వీన విద్యానాథరెడ్డి



గృహసారథులు, వలంటీర్లతో జయచంద్రనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న బాబు



చెంచురాజుకండ్రిగలో..



చిన్న పాండూరులో ప్రసంగిస్తున్న జేసీఎస్ కన్వీనర్ చిన్నా